


అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 21 అక్టోబర్ 2023 పేజీలు : 04


# గ్రామ స్వరాజ్యమే జగనన్న లక్ష్యం


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

**శెట్టూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

మండలంలోని పెరుగు పాళెం గ్రామంలో నూతనంగా నిర్మించబడిన గ్రామ సచివాలయాలన్ని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ చేతుల మీదుగా నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామ స్వరాజ్యమే జగనన్న లక్ష్యంలో భాగంగా, సచివాలయ వ్యవస్థని ముఖ్యమంత్రి తీసుకువచ్చి, గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలు నేరుగాప్రజలకు అందించడమే లక్ష్యంగా ఈ గ్రామ వ్యవస్థ పని చేస్తుందని, అందుకు గ్రామ సచివాలయం మూలమన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 15 రోజుల్లో బిటి పి.కాలువ పనులు ప్రారంభిస్తానని నియోజకవర్గంలోని 114 చెరువులకు నీళ్లు ఇవ్వడమే లక్ష్యంగా పని చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని 30వేల మదంఇ రైతులు వివిధ రాష్ట్రాలకు వలస కూలీలుగా వెళ్లి అక్కడ పని చేసుకుంటున్నారని వాళ్లని మరలా నియోజకవర్గానికి రప్పించి రైతులని రాజు చేయడమే లక్ష్యంగా పని చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ప్రజల సొమ్మును దోచుకున్నందుకు ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్ర బడ్జెట్ ఏదైతే ఉందో ప్రస్తుతం అదే బడ్జెట్ ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆ బడ్జెట్‌నంతా ప్రజలు సంక్షేమానికి కేటాయిస్తే ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు గతంలో, ప్రజా సొమ్మును దోచుకున్నందుకే జైల్లో ఉ న్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ తన పార్టీని తాకట్టు పెడతారన్నారు. సినిమాలో నటించినంత మాత్రాన రాజకీయంలో రాణించలేరు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు ఎం.ఆర్.సి రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ తిమ్మరాజమ్మ, జెసిఎస్ కన్వీనర్, పెరుగుపాళెం సర్పంచు తీన్మార్ తిమ్మరాజు, మండల వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ శివన్న యాదవ్, తహశీల్దారు పనికుమార్, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ రఘురామరాజు, సర్పంచులు, ఈరన్న, లక్ష్మినాగరాజు, ఎంపిటిసి, లక్ష్మీదేవి మూర్తి, మండలంలోని వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉదాశీనత, అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు ఇబ్బందులు పడాలా..?!


నింబగల్లు గ్రామంలో సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో నీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

-నవంబర్ 10 నుండి హెచ్ఎల్‌సీకు నీరు ఆగిపోనున్నా జాగ్రత్తలు తీసుకోరా?
-నింబగల్లువద్ద ఎస్ఎస్ ట్యాంకుల పరిశీలనలో ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్
-ప్రజలతో ఆడుకొంటున్నారంటూ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ, ఏఈఈపై మండిపాటు
-24 గంటలల్లో 500 హెచ్‌పీ సామర్థంతో నీటి పంపింగ్ చేపట్టకుంటే ఆందోళనలు

**ఉరవకొండ, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉదాశీనత, బాధ్యతారాహిత్యం మీ నిర్లక్ష్యానికి ప్రజలు తాగునీటి కష్టాలు ఎదుర్కొనే పరిస్థితులు వస్తుంటే చూస్తూ ఊరికే ఉండే ప్రసక్తేలేదని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులపై మండిపడ్డారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని నింబగల్లు గ్రామంవద్దగల సీపీడబ్ల్యూ స్కీమ్‌కు చెందిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను, హెచ్ఎల్‌సీ నుండి నీటి పంపింగ్ ప్రక్రియను

మిగతా 3లో...

# బాబుకోసం వాల్మీకులు సైతం


మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

- చంద్రబాబు అక్రమ అరెస్టుపై పోరాటంలో ముందుంటామన్న వాల్మీకులు
- రాప్తాడు వాల్మీకి గర్జన సభలో కదం తొక్కిన వాల్మీకులు
- వాల్మీకి సభకు ఫ్లెక్సీ వేశాడని వాలెంటీర్‌కు బెదిరింపులు
- వాలంటీర్ పోస్టుకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన వాలెంటీర్ కులశేఖర్
- జగన్‌రెడ్డి నీసంతోషం ఇక నాలుగు నెలలే.. మాజీ మంత్రి పరిటాల సునీత
- మన టార్గెట్ న్యాయం గెలుపు మాత్రమే.. పరిటాల శ్రీరామ్
- ఏ ఉద్యమమైన వాల్మీకులే ముందుంటారు.. మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు
- దేశంలో సర్వేలన్నీ తెలుగుదేశం పార్టీ వైపే ఉన్నాయి.. పార్థసారధి

**రాప్తాడు, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

చంద్రబాబు అరెస్టుపై వాల్మీకులు కదం తొక్కారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంగా వాల్మీకి గర్జన సభలో ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. రాప్తాడు వాల్మీకుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి గర్జన సభకు భారీగా పోటెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు పార్థసారధి, జడ్పి మాజీ చైర్మన్ పూల నాగరాజు, అంబికా లక్ష్మినారాయణ, మాజీ ఎంపిపి రంగయ్యతోపాటు ఇతర ముఖ్య నాయకులంతా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాల్మీకులు మాట్లాడుతూ.. వాల్మీకులకు మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ అండగా ఉందని అధినేత చంద్రబాబునాయుడు ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందించారన్నారు. అలాంటి వ్యక్తిని అన్యాయంగా జైలుకు పంపారని, ఇలాంటి కష్ట సమయంలో ఆయనకు అండగా మేమంతా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. వాల్మీకి గర్జన సందర్భంగా రాప్తాడు గ్రామానికి చెందిన సాకే కులశేఖర్ అనే వాలెంటీర్ ఫ్లెక్సీలో ఫోటో వేశారు. దీంతో స్థానికంగా ఉన్న వైసీపీ నాయకులు రాత్రి నుంచి బెదిరింపులకు గురి చేశారు. వైసీపీ నాయకులకు ఎదురు తిరిగిన వాలెంటీర్ కులశేఖర్ ఉదో ్యగానికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరాడు. ఈ సంఘటన వాల్మీకి గర్జన సభలో చర్చ నీయాంశంగా మారింది.

**జగన్‌రెడ్డిని ఆనందం ఇక నాలుగు నెలలే.. మాజీ మంత్రి పరిటాల సునీత**

టిడిపి అధినేత చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందుతున్న జగన్‌కు ఇక మిగిలింది నాలుగు నెలలు మాత్రమేనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చంద్రబాబు అరెస్టు తర్వాత మొత్తం రాష్ట్రంలో అన్ని వర్గాల వారు రోడ్డుపైకి వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారన్నారు. ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి రోజు నిరసనల పర్వం చేస్తున్నామన్నారు. మొన్నటి రోజు నిర్వహించిన సభకు భారీ స్పందన వచ్చిందని ఇప్పుడు వాల్మీకుల గర్జన సభకు మరింత స్పందన వచ్చిందన్నారు.

**100 మంది సైనికులు ఉన్న రాజు.. ఒక వాల్మీకి అండగా ఉన్న నాయకుడు ఒక్కటే.. కాలవ శ్రీనివాసులు**


మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

యుద్ధంలో 100 మంది సైనికులు ఉన్న ఒక రాజు ఒక వాల్మీకి అండగా ఉన్న నాయకుడు బలవంతంగా ఉంటాడని మాజీ మంత్రి

మిగతా 4లో...

# అంకెల గారడీ..ఇంధన దోపిడీ..!

- తనిఖీలు కనిష్టం..అక్రమాలు గరిష్టం..!
- పెట్రోలు బంకుల్లో బయటపడుతున్న మోసాలు..!


25 శాతం కూడా నిండని 2 లీటర్ల సీసా..!

**యాడికి(తాడిపత్రి), అక్టోబరు20, ప్రభాతవార్త:**

ఇటీవల యాడికి మండలం రాయలచెరువు సమీపంలోని హెచ్‌పీ పెట్రోలు బంకులో ఓ వినియోగదారుడు 2 లీటర్ల పెట్రోలు ట్యాంకులో నింపమన్నాడు. పెట్రోలు నింపిన బంకు సిబ్బంది 2 లీటర్లకు సరిపడా సొమ్ము తీసుకున్నాడు. వెంటనే అనుమానం వచ్చిన వాహనదారుడు రెండు లీటర్ల సీసా తీసుకొని ద్విచక్రవాహన ట్యాంకులో నుంచి పెట్రోలు తీసి నింపాడు. 2 లీటర్ల సీసా 25 శాతం కూడా నిండలేదు. దీంతో వినియోగదారునితో పాటు ఇతర వాహనదారులు కూడా నివ్వెరపోయారు. బాధితుడు సిబ్బందితో వాదనకు దిగడంతో మోసం బయటపడిని సిబ్బంది రెండు లీటర్లు నింపుతామని బాధితునికి సర్దిచెప్పడం విశేషం.

≡రాయలచెరువు పరిసర ప్రాంతంలోని మరో పెట్రోలు బంకులో ఒక లీటరు పెట్రోలు పట్టించుకొని రెండు కి.మీ. దూరం పోయేసరికి పెట్రోలు ట్యాంకు ఖాళీ అయ్యింది. అదేమని చూడగా ట్యాంకు ఖాళీ అయ్యింది. వెనక్కు వెళ్లి సదరు పెట్రోలు బంకు సిబ్బందిని బాధితుడు ప్రశ్నిస్తే ఎవరికైనా పోసి మళ్లీ వచ్చి ప్రశ్నిస్తున్నావేమో..అప్పుడే చూసుకోవాల్సిందని గద్దించి పంపారు.

≡ప్రస్తుతం రాయలచెరువులోని ఓ పెట్రోలు బంకు నిర్వహణ బాధ్యతలు చూస్తున్న ఒక ఉద్యోగి పంపు బాయ్‌గా చేరి అప్పటి వరకు చేతిలో చిల్లిగవ్వ కూడా లేని స్థితి నుంచి అయిదేళ్ల కాలంలోనే లక్షాధికారిగా మారడం, పదేళ్ల కాలంలో రూ. లక్షలు వడ్డీలకు ఇచ్చే స్థాయికి చేరాడంటేనే దోపిడీ ఏ స్థాయిలో జరుగుతోందో ఇట్టే ఊహించుకోవచ్చు.

ఇలా పెట్రోలు బంకుల్లో ఇంధన దోపిడీ యథేచ్ఛగా సాగుతున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యారు. తనిఖీలు

మిగతా 4లో...


సిబ్బందితో వాగ్వాదానికి దిగిన బాధితుడు

# రామాయణాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు శ్రీవాల్మీకి మహర్షి

- శ్రీవాల్మీకిమహర్షి విగ్రహప్రతిష్ఠ మహోత్సవంలో ప్రముఖులు


శ్రీవాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్ఠించిన దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

రామాయణాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు ఆదికవి శ్రీవాల్మీకిమహర్షి అని పలువురు ప్రముఖులు పేరొ ్కన్నారు. శుక్రవారం పట్టణంలోని యల్లనూరు రోడ్డు సర్కిల్‌లో ఏర్పాటు చేసిన శ్రీవాల్మీకి మహర్షి విగ్రహప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర కార్మికశాఖామంత్రి గుమ ్మనూరు జయరాం, అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ ఇతిహాసాన్ని మానవ సంబంధాలు, కుటుంబవిలువల సారాంశాన్ని మహాకావ్యంగా రచించి బావితరాల వారికి వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయునిగా నిలిచారన్నారు. వేలాది సంవత్సరాల క్రితం ఆయన రచించిన రామాయణం మహా గ్రంథం నేటి మానవాళికి ఆదర్శమని సమాజానికి విలువలతో కూడిన సందేశాన్ని అందించిన మహర్షి వాల్మీకి అన్నారు. భారతదేశ సంస్కృతిలో రామాయణానికి విశిష్ట స్థానం వుందన్నారు. దేశ ప్రజల నిత్యపారాయణంగా రామాయణం వుందన్నారు. రామరాజ్యం ఎలా వుండేదో తన రచన ద్వారా అందరికి తెలియచేసిన ఘనత శ్రీవాల్మీకిమహర్షిదేనన్నారు. ప్రతి ఒక్కరు రామాయణాన్ని ఆదర్శంగా తీసుకుని జీవించాలని వారు తెలియచేశారు. ఈ కార్య క్రమంలో సజ్జలదిన్నె రాజు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు

# ప్రజలకు ఇసుక కొరత లేకుండా చూడండి


జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయి జిల్లా, అక్టోబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలో ప్రజలకు, అన్ని ప్రభుత్వ భవన నిర్మానాలకు ఇసుక కొరత లేకుండా చూడాలని శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. శుక్రవారం స్థానిక స్పందన వీడియో కాన్ఫరెన్స్ హాలునందు డిఎల్ఎస్‌సి కమిటీ ఛైర్మన్,జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధ్యక్షతన ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్ కార్తీక్, మైన్స్ ఎడి రామ్మోహన్ రావులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మడకశిర నందు ఇసుక డిపోను ఏర్పాటుచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నదుల ప్రక్కనే ఉన్న వారు సొంత అవసరాల కోసం ఎడ్లబండ్లపై ఉచితంగా ఇసుక తీసుకెళ్ళేందుకు ప్రతిపాదించామని, కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు ఇసుక అమ్మకాలు సాగిస్తున్న వారికి అడ్డుకట్టవేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. శుక్రవారం నిర్వహించిన ఈ సమావేశంలో కమిటీ సభ్యుల ఆమోదంతో పరిగి మండలంలో సిగ్గుపల్లి, తాడిమర్రి మండలంలో నాయనపల్లి నందు రెండు ఇసుకరీచ్‌లకు ఆమోదించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఓ కరుణ సాగర్ రెడ్డి, డిపిఓ విజయ్‌కుమార్, సెబ్ అధికారి రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి రషీద్ ఖాన్, ప్రతాప్, గంగాధర్, పరిగి తహశల్దార్ తదితరులు పాల్గొన్నారు.


ఫిర్యాదులు స్వీకరిస్తున్న డిఆర్‌ఓ కొండయ్య

**ఉద్యోగుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన డిఆర్‌ఓ**

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని కలెక్టరేట్ నందు మూడవ శుక్రవారం సందర్భంగా నిర్వహించిన గ్రీవెన్స్ నందు జిల్లా వ్యాప్తంగా పని చేస్తున్న పలువురు ఉద్యోగులు తమ సమస్యలను విన్నవించారు. ఈ మేరకు కలెక్టరేట్‌నందు జిల్లా రెవెన్యూఅధికారి కొండయ్య ఉద్యోగుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వీలైనంత త్వరగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# కన్యకా పరమేశ్వరి ఆలయాలను సందర్శించిన ఎమ్మెల్యే అనంత

- ఆలయ నిర్వహకులు ఘనంగా సన్మానం -పూలతో ఘన స్వాగతం.



ఆలయాన్ని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే, తదితరులు

**అనంతపురం, అక్టోబర్ 20 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం నగరంలోని పాతూరు కొత్తూరులోని కన్యకాపరమేశ్వరి ఆలయాలను శుక్రవారం అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సందర్శించారు. ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కన ్యకా పరమేశ్వరి ఆలయాల నిర్వహకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే అనంతకు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయాల్లో ఎమ్మెల్యే పూజలు అనంతరం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి పట్టు శాలవాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డిప్యూటీ మేయర్ వాసంతి, అనంతపురం మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఓపిరెడ్డి ఉన్నారు.

**ఎంత కష్టం.. ఎంత నష్టం..**

వివరాలు 4 లో....

**రోజు రోజుకు అడుగంటుతున్న భూగర్భ జలాలు**

- రాష్ట్ర పీసీసీ మాజీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్

వివరాలు 4 లో....







# ఎంట కష్టం.. ఎంత నష్టం..

- పంట నష్టంపై పార్థుడి అవాక్కు.. - వేరుశనగ, కంది పంటలను పరిశీలించిన బికె.పార్థసారధి



ఎండిపోయిన వేరుశనగపటను పరిశీలిస్తున్న బికె.పార్థసారధి తేదేపా నాయకులు, రైతులు

**రొద్దం, అక్టోబర్ 20 ప్రభాతవార్త**
మండలంలోని వేరుశనగ, కంది, వేరుశనగ పంటలు తీవ్ర వర్షాభావంతో చేతికందే పరిస్థితి లేదని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బికె. పార్థసారధి డిమాండ్‌చేశారు. మండలపరిధిలోని యం. కొత్తపల్లి గౌరాజుపల్లి గ్రామాల్లో వేరుశనగ, కందిపంటను రైతులతోకలిసి పరిశీలించి అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ.. వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు, రైతులకు, యువతకు రక్షణ లేకుండా పోయిందని ఈ రోజు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి జగన్‌కి ఏ కోశానా లేదని మండి పడ్డారు. వేరుశనగ, కంది నష్టపోయిన వారికి ఎకరాకు రూ.30వేల చొప్పున అందించాలన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రైతులకు పెద్ద పీట వేస్తూ రైతు భీమ, ఇన్‌పుట్ సబ్సిడి, క్రాప్ ఇన్సురెన్స్, అంతేకాకుండా రైతుకు రాయితీతో పరికరాలను అందించి బిందు సేద్యం, తుంపెర సేద్యం ప్రోత్సహిస్తూ ఆరోజు డ్రిప్, స్ప్రింక్లర్లను అందించామని, అంతేకాకుండా రైతుకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని నాణ్యమైన విత్తనాలు, పిచికారి మందులు అందుబాటులోకి తెచిన ఘనత చంద్రబాబునాయుడుదే అన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా రైతులకు మాయ మాటలు చెప్పి కాలం వెల్లదీస్తున్నారని, వైసీపీ ప్రభుత్వంలో ఆర్‌బికెలు, సచివాలయాలను అవి ఊరికే పేరుకే గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఉన్నాయన్నారు. రైతుల దగ్గరకు అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ ఎవరూ వెళ్లకుండా ఆఫీసులకే పరిమితం అయ్యారని, గ్రామాల్లో వైసీపీ ప్రభుత్వానికి సంబంధించిన కార్యక్రమాలు జరిపితే ఎక్కడికక్కడ ప్రజా ప్రతినిధులను నిలదీయాలంటూ రైతులకుపిలుపునిచ్చారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని, జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదని ఎలాంటి ఉపాధి కల్పించలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును దురుద్దేశ్యంతోనే జైల్లో పెట్టాకరని, కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలు ఓటు ద్వారా వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పేరోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రొద్దం నరసింహులు, వి.చిన్నప్పయ్య, సర్పంచులు నాగరాజు, మంజు, మాజీ సర్పంచు నారాయణప్ప, నాయకులు ఈరప్ప, రాజప్ప, కిష్ట, వీరన్న, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ అంజినప్ప, బాషా, ఆది, గ్రామస్తులు, రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదవాడి ఆరోగ్యానికి భరోసా జగనన్న ఆరోగ్య సురక్ష



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో దీపికావేణు

**హిందూపురం, అక్టోబర్ 20 ప్రభాతవార్త**
ప్రతి పేదవాడి ఆరోగ్యానికి భరోసా జగనన్న ఆరోగ్య సురక్ష అని హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు అన్నారు. శుక్రవారం హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 10వవార్డు లక్ష్మీపురంలో ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపికావేణు మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, ప్రజలకు వున్న అనారోగ్య సమస్యలు, అంటు వ్యాధులు, ఆరోగ్యశ్రీ కంటి వెలుగు పథకం తదితర వ్యాధులపై జగనన్న ఆరోగ్య సురక్ష కార క్రమంలో అవగాహన కల్పించడం జరుగుతుందని అంతేకాకుండా పిల్లల్లో అనారోగ్య సమస్యలు సాధారణ ఆరోగ్య సమస్యలు వున్న వారికి మందులు సలహాలు ఇచ్చి వ్యాధి నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో మార్పులు తీసుకరావడం జరిగిందన్నారు. ప్రజా రోగ్యానికి పెద్దపీట వేయాలన్న ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు ప్రతి ఒక్కరు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన కలి ్పంచాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ పార్వతి నాగరాజు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కొల్లాపూరమ్మ శ్రీ మహేశ్వరి దేవి జీర్ణోద్ధరణ కార్యక్రమం



శ్రీకొల్లాపురమ్మ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



శ్రీ కొల్హాపూరమ్మ అమ్మవారి ప్రతిష్టాపనలో పాల్గొన్న సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి



మైనార్టీ సోదరులు అమ్మవారిని దర్శించుకున్న దృశ్యం

**మడకశిర టౌన్, అక్టోబర్ 20 ప్రభాతవార్త**
పట్టణంలోని వాల్మీకి సర్కిల్‌లో గల శ్రీ కొల్లాపూరమ్మ ఆలయంలో శ్రీ కొల్లాపూరమ్మ దేవి, శ్రీ మహేశ్వరి దేవి అమ్మవార్ల జీర్ణోద్ధరణ కార్యక్రమం వైభవంగా నిర్వహిం చారు. అదే విధంగా గోపురకలశస్థాపనచేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా నిడగల్లు పీఠాధి పతిస్వామీజీ పాల్గొని భక్తులను ఆశీర్వదించారు. ఇందులో భాగంగా సిడబ్ల్యూసి సభ్యులు మాజీ మంత్రి ఎన్ రఘువీరారెడ్డి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ మంత్రి హెచ్ నర్సిగౌడ్, మాజీ ఎమ్మెల్యేలు వైటీ ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌లు పాల్గొని అమ్మవార్లను దర్శిం చుకున్నారు. పట్టణం నుండే క ఆకుండా వివిధ గ్రామాల నుంచి భక్తులు, వాల్మీకి సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచు మాధవరాజు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఓబులేసు, ఆలయ కమిటీచైర్మన్ మోహన్, ఆవుల నాగరాజు, శ్రీనివాసులు, కౌన్సిలర్లు ఉమాశంకర్, లక్ష్మయ్య, బలరాం మనోహర్, అశ్వర్థ, తిమ్మరాజు, పెద్దలు పుట్టకామప్ప, ఈశ్వరప్ప, కుళ్లాయప్ప, బళ్లారి కిట్టప్ప, మైనార్టీ సోదరులు, మసీదు ముత వల్లి మహబూబ్ బాష్యా, జిల్లా మైనార్టీ సంఘం అధ్యక్షుడు భక్తర్, బుడేన్, ఫయాజ్, రహంతుల్లా, కార్పెంటర్ బాబా, మెకానిక్ దాదు, పాల్గొన్నారు.

# అరవీరుల సంస్మరణ వారోత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్‌పి





పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ఏర్పాట్లపై పోలీస్ అధికారులతో చర్చిస్తున్న ఎస్‌పి ఎస్.వి.మాదవ రెడ్డి,పోలీస్ పరేడ్ రిహార్సల్స్ దృశ్యం

**పుట్టపర్తి, అక్టోబర్ 20, ప్రభాతవార్త**
ప్రతియేటా నిర్వహించే అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు శనివారం నుండి ప్రారంభం కానుండడంతో శుక్రవారం శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి స్వయంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఇప్పటికే పోలీసు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయగా, శనివారం ఉదయం 07 గంటల నుండే ఈ వారోత్సవ కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. శుక్రవారం పోలీస్ సిబ్బంది రిహార్సల్స్ నిర్వహించగా, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ఘనంగాజరగనున్నాయి. దేశ వ్యాప్తంగా మావోయిస్టులు, ఉగ్రవాదులు, తదితర అసాంఘిక శక్తులతో విధి నిర్వహణలో బాగంగా కీలక విధులు నిర్వహించి ప్రాణాలు అర్పించిన పోలీస్ సిబ్బందిని స్మరించుకుంటూ నివాళులర్పించడం జరుగుతుందని, స్మృతి పరేడ్ నిర్వహించి అమరులకు శ్రద్ధాంజలి ఘటించి ప్రముఖులు ప్రసంగించనున్నారు.

# రోజు రోజుకు అడుగంటుతున్న భూగర్భ జలాలు

- రాష్ట్ర పీసీసీ మాజీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్



హెచ్‌ఎల్‌సి కాలువను పరిశీలిస్తున్న దృశ్యం

**అనంతపురం క్లాక్‌టవర్,అక్టోబర్ 20,ప్రభాతవార్త:**
సింగనమల నియోజకవర్గంలో గార్లదిన్నె మండలం ఎగెవపల్లి హెచ్‌ఎల్‌సి కాలువ సౌత్ మరియు నార్త్ కేనాల్ ద్వారా ఆధికారులతో మాట్లాడుతూ రోజు రోజుకు భూగర్భ జలాలు అటంటడుగు పోతున్నాయని పచ్చని చెట్లు ఎండిపోతున్నాయి.నీటిని పది రోజులు కాదు దాదాపు 30 రోజులు నీటిని విడుదల చేయాలని అధికారులతో మాట్లాడి వెంటనే కాలువ ద్వారా నీటిని విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి,రాష్ట్ర అదికార ప్రతినిది గార్లదిన్నె భాస్కర్‌రెడ్డి,నాగరాజు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలతో ఎండుతున్న పంటలు

- రైతుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైసీపీ ప్రభుత్వం
- రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ



కౌలు రైతు సిద్దన్న మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న సవితమ్మ, తేదేపా నాయకలు



ఎండిపోయిన కంది పంటను పరిశీలిస్తున్న సవితమ్మ నాయకులు

**రొద్దం, అక్టోబర్ 20 ప్రభాతవార్త**
చెప్పినవి చేస్తున్నాం చెప్పనివి చేస్తున్నాం పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా వైసీపీ ప్రభుత్వం విద్యుత్ కోతలతో రైతుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని శుక్రవారం మండల కేంద్రమైన రొద్దం కౌలు రైతు సిద్దన్న వేసిన మొక్క జొన్న వంటను సవితమ్మ తెదేపా నాయకులు పరిశీలించడం జరిగింది. వంటను పరిశీలించిన అనంతరం కౌలు రైతు వేసిన పంట గురించి వివరాలు అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రానికి ఆరిష్టం వచ్చిందని రైతుకు ఇన్‌పుట్ సబ్సిడి ఇన్సురెన్స్‌లు లేవని ఎలాంటి సబ్సిడి పరికరాలు ఇవ్వకుండా ప్రజలను రైతులను మభ్య పెడుతున్నాడని అంతేకాకుండా యువతకు జాబ్‌క్యాలెండర్ ప్రకటించకుండా నడిరోడ్డున పడేశాడని ఇలాంటి దౌర్భాగ్య ముఖ్యమంత్రి ప్రపంచంలో ఎక్కడా ఉండడని మండి పడడం జరిగింది. ఆర్బికెలు ఉత్సవ విగ్రహాల మాదిరిగా ఉన్నాయని వ్యవసాయ అధికారులు ఆయా పంచాయితీ సంబంధించిన సచివాలయ అధికారులు ఆర్‌బికె. అధికారులు ఎవరు కూడా ఇంత వరకు పంటను పరిశీలించలేదని ఇక ప్రజా ప్రతినిధులు అయితే వాళ్ల గొప్పలు చెప్పుకోవడానికి వాళ్ల వనులు చెక్క పెట్టుకోవడానికి టైం సరిపోవడం లేదని ఎద్వేఆ చేసింది. తేదేపా ప్రభుత్వ హయాంలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి ఇన్సురెన్స్‌లు పంటల భీమా సబ్సిడి పనిముట్లు డ్రిప్, స్ప్రింక్లర్ల పరికరాలను రైతులకు ఎప్పటికప్పుడు సబ్సిడి ధరలకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌలి, వెంకటరమణ, టైలర్ ఆంజినేయులు, వెంకటరామిరెడ్డి, వీరాంజినేయులు, త్రివేంద్ర లింగప్ప, తిరుపాల్, నరసింహులు, మాజీ సర్పంచు సోము ప్రసాద్, గోపాల్, మారుతిప్రసాద్, మహబూబ్ బాషా, హనుమంతు, రాము, మహిళా రైతులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాబుకోసం వాల్మీకులు సైతం





మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్ , మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి

**మొదటిపేజీ తరువాయి...** కాలవ శ్రీనివాసులు అన్నారు. పరిటాల రవి ఉన్న సమయంలో వాల్మీకులపై ఎంతో ప్రేమ కనబరిచే వారని ఆయన తన కుటుంబ సభ్యులుగా భావించేవారన్నారు. అదే స్ఫూర్తితో పరిటాల సునీత పరిటాల శ్రీరామ్ కూడా మ ఉందుకు వెళ్తున్నారని అన్నారు. ఆ కుటుంబానికి ఎప్పుడూ వాల్మీకులు అండగా ఉన్నారన్నారు. ప్రస్తుం తెలుగుదేశం పార్టీ నాయకులు అక్రమ అరెస్టు విషయంలో వాల్మీకి సోదరులు ఎక్కువగా పోరాడుతున్నారన్నారు.

మన టార్గెట్ న్యాయం.. విజయం మాత్రమే కావాలి పరిటాల శ్రీరామ్ :

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు తర్వాత మన అందరి లక్ష్యం ఒకటేనని అది న్యాయాన్ని సాధించడం అలాగే విజయాన్ని చేరుకోవడం అని పరిటాల శ్రీరామ్ అన్నారు. చరిత్రలో వాల్మీకులకు ఒక ప్రత్యేక స్థానం ఉందని ఆరోజు జరిగినటువంటి రామాయణాన్ని ప్రపంచానికి అందించిన ఘనత వాల్మీకులకే దక్కుతుందన్నారు. కష్ట సమయంలో ఎలా ముందుండాలన్న విషయాన్ని ఈ రోజు వాల్మీకి మహర్షి ప్రపంచానికి చెప్పారని ఇప్పుడు అదే స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఎంత దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడ్డాయంటే ఎక్కడైనా ఇంత మంది చేసిందని చర్చించుకునే వారని, కానీ నేడుప్రజలకు సెక్షన్ల గురించి అర్థం అయ్యే పరిస్థితి వచ్చిందని శ్రీరామ్ అన్నారు.

జగన్ మళ్లీ గెలిస్తే పాలేగాళ్ల రాజ్యమే.. పార్థసారధి

జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో పాలేగాళ్ల రాజ్యం వస్తుందని శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షుడు పార్థసారధి అన్నారు. గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రిని చూశాం కానీ ఇలాంటి సైకో మనస్తత్వం ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూడలేదు అన్నారు. ఆయన అవినీతి మురికిలో ఉన్నాడని ఆ మకిలిని చంద్రబాబు కూడా అందించాలన్న ఉద్దేశ్యంతోనే అక్రమ అరెస్టులు చేశారన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా దీనిపై నిరసనలు రోడ్డెక్కుతున్నా. ఆయనకు మాత్రం చీమకుట్టినట్టు లేదన్నారు. ప్రస్తుతం ప్రజలంతా టిడిపి వైపే ఉన్నారని ఎప్పుడు ఎన్నికలు జరిగినా విజయం మనదేనని అన్నారను. దేశ వ్యాప్తంగా అన్ని సర్వేలు ఇదే చెబుతాయని పార్థసారధి అన్నారు. టిడిపి, జనసేన కలిస్తే వైసీపీ డిపాజిట్లు కూడా రావన్న రిపోర్టు కచ్చితంగా సర్వేల్లో వస్తోందన్నారు. ఎన్నికల వరకు మనమంతా కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వాల్మీకులకు పార్థసారధి పిలుపునిచ్చారు.

# శ్రీ సరస్వతిదేవి అలంకరణలో శ్రీవాసవాంబ...

- ఆరవరోజు ప్రత్యేక అలంకరణలో శ్రీసరస్వతీ దేవి...- శ్రీవాసవాంబ స్వర్ణవిగ్రహంకు క్షీరాభిషేకంతో ప్రత్యేక పూజలు
- దేవస్థానం స్థలధాతల వంశీయులకు ఘనంగా సత్కారాలు - శ్రీవాసవాంబను దర్శించుకున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు





ప్రత్యేక వేధికపై విశేష అలంకరణలో శ్రీసరస్వతీదేవి.

శ్రీసరస్వతీదేవి అలంకరణలో శ్రీవాసవాంబ (మూలవరులు).

**గుంతకల్లు, అక్టోబర్ 20 ప్రభాతవార్త**
దసరా పండువను పురస్కరించుకుని శ్రీ దేవీశరన్నవరాత్ర మహోత్సవములలో భాగంగా ఆరవరోజు గుంతకల్లు పట్టణంలోని వివిద దేవస్థానాలలో ఆయా అర్చకుల బృందం ఆయా ఆలయాల అమ్మవార్లను విశేష అలంకరణ గావింపుతో హిందూ సాంప్రదాయ పద్ధతిన శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజల నిర్వహణలతో శ్రీవార్ల మూలవరుల దర్శనభాగ్యం కల్పించగా భక్తాదులు నేత్రానందకరంగా దర్శించుకున్నారు. ఈక్రమంలోనే వివిధ ఆలయాలలను విశేష విద్యుధీకరణతో పాటు వివిద పుష్పములతో ప్రత్యేక అలంకరణలకు ఆయా కార్యనిర్వహణ సభ్యుల బృందాలు శ్రీకారంచుట్టగా ఆయా దేవాలయాలకు విరివిగా భక్తాదులు పాల్గొని అమ్మవార్ల దర్శనభాగ్యంలో సందడిగా మారింది. శుక్రవారం శ్రీదేవీశరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని ప్రసిద్ధ దేవాలయాలలో ఒకటైన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీదేవి దేవస్థానంలో ఆర్యవైశ్య సంఘం బృందం పర్యవేక్షణలో ఆలయంలో కేసరి కుమార్‌శర్మ బృందంతో పాటు ఆలయ అర్చక బృందం సాయికుమార్‌శర్మ, వేంకటేశ్వరశాస్త్రిల నేతృత్వంలో విశేష పూజలు ఆరవరోజు కొనసాగాయి.ఈ నేపథ్యంలో వారు ఆలయంలో ఉదయం బిందెసేవ,ప్రాతఃకాలపూజ,లలితా త్రిశతీఖడ్గ నామావళి పారాయణము, శ్రీచక్రార్చన, అభిషేకం, సూర్యనమస్కారములతోపాటు శ్రీ సరస్వతీ, అరుణ హోమములు తదితర పూజా కార్యక్రమాలను వైదికంగా నిర్వహించారు. ఈక్రమం లోనే గర్భాలయంలోని శ్రీవాసవాంబ మూలవరులకు వేదమంత్రోత్సారణ నడుమ అభిషేకాల అనంతరం శ్రీసరస్వతీదేవిగా విశేష అలంకరణ గావింపులో వైదికంగా పూజలను నిర్వహించారు. తదుపరి కార్యక్రమాలలో భాగంగా దేవస్థానం మహా స్థలధాతలైన శ్రేష్టిశ్రీ వంకదారు సోమ ప్పశ్రేష్టి వంశీయులైన బళ్లారి వాస్తవ్యులు వంకదారు సోమశేఖర్, గిరిజాదేవి దంపతులను ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. అలాగే ఆలయ అర్చకబృందం ధాతల వంశీయుల కుటుంబాల పేరిట శ్రీవాసవాంబ మూలవరులకు ప్రత్యేకంగా కుంకుమార్చనలతో విశేష పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని హాలులో ప్రత్యేక వేధిక ఏర్పాటుతో శ్రీవాసవాంబ స్వర్ణవిగ్రహంను ఉపస్థితించి ప్రత్యేకంగా క్షీరాభిషేకాలతో పూజలను నిర్వహించగా స్థలధాతలతోపాటు గుంతకల్లు పురపాలకసంఘం చైర్‌పర్సన్‌ఎన్.భవాని పాల్గొనిశ్రీవాసవాంబ మూలవరులను దర్శించుకున్నారు. ఇదిలాఉండగా దేవస్థానంకు గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి విచ్చేయగా ఆర్యవైశ్యసంఘం సభ్యులు ఆయనను స్వాగతించారు. తదుపరి ఆయన అమ్మవారిని దర్శించుకుని మ్రొక్కులను తీర్చేకున్న తదుపరి దేవస్థానం స్థలధాతల వంశీయులను తనవంతుగా ఘనంగా సత్కరించి వారితో పాటు ఆయన సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. సాయంత్రం ఆలయం ప్రాంగణంలో ప్రత్యేక వేధిక ఏర్పాటుతో శ్రీ సరస్వతీదేవి అలంకరణ గావింపుతో విశేష పూజలతో భక్తా దులకు దర్శనభాగ్యం కల్పనతో మహామంగహారతి పూజాకార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించితీర్థప్రసాదము వితరణగా అంద చేశారు. అలాగే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా సాయంత్రం 7గంటలకు ప్రపంచ వ్యాప ్తంగా ఏకకాలంలో జరుగు సమయంలో భాగంగా ఆర్యవైశ్య మహిళలచే శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణము కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భాలను పురస్కరించుకుని దేవస్థానంకు భక్తాదుల రాకపోకలకు ఎలాంటి అంతరాయాలు కలగకుండా సేవాభావంతో ఆర్యవైశ్య సంఘం సభ్యులతో పాటు పోలీసు బృందం సంయుక్తంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.



శ్రీవాసవాంబ స్వర్ణవిగ్రహంకు క్షీరాభిషేకం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని.



ఆర్యవైశ్య సంఘం సభ్యుల సమక్ష్యంలో దేవస్థానం స్థలధాతల వంశీయులను సత్కరించిన ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి.

# అంకెల గారడీ..ఇంధన దోపిడీ..!



పెట్రోలు బంకు సిబ్బందిని ప్రశ్నిస్తున్న వినియోగదారులు

**మొదటిపేజీ తరువాయి...** చేసి ఎప్పటికప్పుడు ఇలాంటి మోసాలను అరికట్టాల్సిన సంబంధిత అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. మామూళ్ల మత్తులో మునిగిన అధికారులు వినియోగదారులకు జరుగుతున్న మోసాలపై స్పందించడం గాని, కేసులు నమోదు చేసిన దాఖలాలు గాని కనిపించకపోవడం గమనార్హం.

- ఉమ్మడి అనంతపురం జిల్లాలో రోజువారీగా 3 లక్షల లీటర్ల పెట్రోలు ఖర్చవుతుండగా..నెలకు 90 లక్షల లీటర్ల వినియోగం జరుగుతోంది. కంటికి కనిపించనంత సూక్ష్మంగా వినియోగదారుల నుంచి దోచుకుంటున్నారు. ఈ లెక్కన ఇంధనంపై రోజుకు వేలల్లో..నెలకు లక్షల్లో..ఏడాదికి కోట్లలో దోపిడీ జరుగుతోందనేది కాదనలేని సత్యం. యజమానులకు తెలిసి కొంత..తెలయకుండా కొంత మేర సిబ్బంది వెనకేసుకుంటుండటంతో వినియోగదారులు నిండా మునిగిపోతున్నారు. దొరికితే దొంగ..లేకుంటే దొర అనేలా పెట్రోలు బంకుల్లో పరిస్థితి తయారైంది. వినియోగదారులను నిండా ముంచుతూ కొందరు సిబ్బంది యజమానులను మించి రాత్రికి రాత్రే లక్షాధికారులు అవుతున్నారంటే ఇంధన దోపిడీ ఏ స్థాయిలో జరుగుతోందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

**-తనిఖీలు మమ..!**

పౌరసరఫరాల అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, తూనికలు, కొలతల శాఖ అధికారులు పెట్రోలు బంకులు తనిఖీలు చేయడం గాని, మోసాలు, కల్తీలు గుర్తించడం గాని పెద్దగా జరగకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో వారికే తెలియాలి. తాడిపత్రి నియోజకవర్గంలోని చాలా పెట్రోలు బంకుల్లో మౌలికవసతులు లేకపోయినా అన్నీ సక్రమంగా ఉన్నట్లు అధికారులు ప్రవర్తిస్తుండటం విశేషం. పలు పెట్రోలు బంకుల నిర్వహకులు వినియోగదారులను దోచుకుంటున్నా, తక్కువ ఇంధనం వేస్తూ వాహదారుల సొమ్ము స్వాహా చేస్తున్నా అధికారుల తనిఖీలు తూతూమంత్రంగా మారాయని, అంతా బాగుందని అధికారులే ధృవీకరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

జిల్లా ఉన్నతాధికారులైనా పెట్రోలు బంకుల్లో జరుగుతున్న దోపిడీపైనా, నిబంధనల ఉల్లంఘనపైనా, వసతుల లేమిపైనా ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు.